క్లుప్తంగా

లక్ష్మీనృసింహ స్వామికి ప్రత్యేక అలంకరణ



ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన లక్ష్మీనృసింహ స్వామి

సీతానగరం: మండల కేంద్రంలో సువర్ణముఖినదీ తీరాన వేంచేసిన లక్ష్మీ నృసింహ స్వామి వారికి భక్తులు గురువారం ముడుపుల పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ప్రధానఅర్చకుడు పీసపాటి శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. లక్ష్మీనృసింహస్వామి వారికి ప్రీతికరమైన రోజు కావడంతో గురువారం దూర ప్రాంతాల నుంచి మహిళా భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు రావడంతో భక్తులతో అర్చకులు ప్రత్యేక పూజలు చేయించారు. పూజల అనంతరం భక్తులకు ప్రసాదాల వితరణ చేశారు.

జనార్దనపురంలో పారిశుద్ధ్య పనులు



వీధికాలువల్లో చెత్తాచెదారాలను తొలగిస్తున్న కూలీలు

బలిజిపేట: మండలంలోని జనార్దనపురం, వెంగళరాయపురంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించినట్లు సర్పంచ్ లక్ష్మి తెలిపారు. వీధి కాలువల్లో పేరుకుపోయిన చెత్తచెదారాలను తొలగించి వాటిని ఎత్తివేసి గ్రామ శివారుకు తరలించనున్నట్లు చెప్పారు. దోమల బెడద ఎక్కువగా ఉండడంతో వీధికాలువలను పరిశుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సత్యంనాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రమదానంతో గోతుల పూడ్చివేత




మాట్లాడుతున్న సర్పంచ్ అల్లు తిరుపతినాయుడు

సీతానగరం: మండల కేంద్రంలోని సువర్ణముఖినదిపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో అప్రోచ్ రోడ్డు నిర్మాణంపై ఏర్పడిన గోతులను గ్రామపెద్దలు, రైతుల సహకారంతో గురువారం పూడ్చివేసినట్లు సర్పంచ్ తిరుపతినాయుడు తెలిపారు. సువర్ణముఖినదిపై బగ్గందొరవలస-గెడ్డలుప్పి గ్రామాల మధ్య వంతెన పని పూర్తయినప్పటికీ అప్రోచ్‌రోడ్డు పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో గ్రామస్తులంతా సమన్వయంతో గోతులను పూడ్చేందుకు ముందుకు వచ్చారని అన్నారు. ప్రజల సహకారంతో గోతుల పూడ్చివేతతో పాటు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పి. సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ వై.సింహాచలం, మాజీసర్పంచ్ కె వెంకయ్య, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ముమ్మరంగా రోడ్డుపనులు

సాలూరు: గడపగడపకు మనప్రభుత్వం నిధులతో మున్సిపాలిటీలో రోడ్ల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ నెల మెదటివారంలో సుమారు రూ.48 లక్షలతో చేపట్టిన 7 సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయని మున్సిపల్ ఏఈ లోగిశ సూరినాయుడు తెలిపారు. కాగా గురువారం పట్టణంలో నాయుడువీధి రామమందిరం నుంచి రాజీవ్ సెంటర్ వరకు సుమారు రూ.లక్షా 80వేలతో 50 మీటర్ల సీసీ రోడ్డు ప్రారంభించామని ఆయన తెలిపారు.

జాషువా ఆదర్శప్రాయుడు



మహిళలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

సాలూరు: మహాకవి జాషువా ఆదర్శప్రాయుడని అంబేడ్కర్ సాహిత్య పీఠం అధ్యక్షుడు సాంబయ్య, ఉపాధ్యక్షులు అప్పారావు, బీఆర్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంప ప్రకాశరావు తదితరులు కొనియాడారు. జాషువా జయంతి వారోత్సవాలు పట్టణంలో అంబేడ్కర్ భవనంలో గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమసమాజ స్థాపన, ఆర్థిక సమానత్వం, మూఢనమ్మకాలను తొలగించడం వంటివి జాషువా లక్ష్యాలని చెబుతూ ఆయన గొప్పతనాన్ని వివరించారు. అనంతరం పలువురికి వస్త్రాలు పంపిణీ చేశారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో
500 మందికి ఉచితవైద్య సేవలు



సీతానగరం: జగనన్న ఆరోగ్యశ్రీ బ్యాగ్‌లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు



సీతానగరం: రోగులను తనిఖీ చేస్తున్న డాక్టర్ అపర్ణ బాల



మందులను పరిశీలిస్తున్న ఆర్డీఓ కె హేమలత

● జగనన్న ఆరోగ్య సురక్ష బ్యాగ్‌ల పంపిణీ

సీతానగరం: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలులో భాగంగా సీతానగరం మండలంలోని బగ్గందొర వలసలో తహసీల్దార్ ఎన్వీ రమణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచితవైద్యశిబిరంలో ఏడుగురు వైద్యులు, 40 వైద్య సిబ్బందితో 500 మందికి ఉచితవైద్య సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు బగ్గందొరవలసలో జిల్లా కేంద్రాస్పత్రి జనరల్ మెడిసిన్ డాక్టర్ అపర్ణబాల, విశాఖపట్నం కేజీహెచ్ వైద్యనిపుణురాలు డాక్టర్ భవ్యశ్రీ, డాక్టర్ సీఎస్‌జీ లక్ష్మణ్, డాక్టర్ ఎస్.సాయికిరణ్, తానగరం డాక్టర్ శిరీష, డాక్టర్ డి.జగదీష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితవైద్యశిబిరంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు జగనన్న ఆరోగ్య సురక్ష బ్యాగ్‌లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజలందరికీ ఆరోగ్య భద్రత కల్పించనున్నట్లు చెప్పారు.

అందరికీ ఉచితవైద్య సేవలు..

గ్రామాల్లో రెవెన్యూ పీఆర్, వైద్యారోగ్యశాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించినసర్వేలో కూపన్లు పుచ్చుకున్న వారందరికీ ఉచితవైద్య సేవలందించడంతో పాటు సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందినంతవరకూ ప్రభుత్వం వైద్యసేవలు అందిస్తుందని ఆర్డీఓ కె.హేమలత అన్నారు. బగ్గందొరవలసజగనన్న ఆరోగ్య సురక్ష ఉచితవైద్యశిబిరంలో రోగులకు ఇస్తున్న మందులను, ఐసీడీఎస్ అధికారులు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో సీతానగరం పీహెచ్‌సీ సీహెచ్‌ఓ, ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉన్నవారికి వైద్యసేవలు అందాలి

బలిజిపేట: అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ వైద్యసేవలు అందేవిధంగా చూడాలని ఎమ్మెల్యే జోగారావు తెలిపారు. ఈ మేరకు బలిజిపేట మండలంలోని సుభద్రలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా బాధితుడిని సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా తయారుచేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. ప్రతి కుటుంబాన్ని సర్వే చేయించి కుటుంబంలో ఎవరికి ఎటువంటి వ్యాధులు ఉన్నా తగిన వైద్యసేవలు అందిస్తోందని చెప్పారు. రక్తపరీక్షలు నిర్వహించి 10శాతం కంటే తక్కువ రక్తం ఉన్నవారిని గుర్తించి వారికి తగు చికిత్స అందించి వారిలో అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే జోగారావు కోరారు. కార్యక్రమంలో అరసాడ పీహెచ్‌సీ వైద్యాధికారులు, సర్పంచ్ సింహాచలమమ్మ, ఎంపీటీసీ లత, ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ రవికుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి జగన్మోహనరావు, తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఈఓపీఆర్‌డీ రవికుమార్, కార్యదర్శి పి.మోహనరావు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పార్వతీపురం టౌన్: ఆరోగ్య సురక్ష ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్

ప్రతి కుటుంబానికీ ఉచితంగా వైద్య సేవలు

పార్వతీపురంటౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికీ ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. ఈ మేరకు పార్వతీపురం పట్టణంలోని జూనియర్ కళాశాల, మండలంలోని పెదమరికి సచివాలయం పరిధిలో గురువారం ప్రభుత్వం వైద్యులు, అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, మున్సిపల్ వైస్‌చైర్మన్ బోను గౌరీశ్వరి, వైస్‌చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, ఇందుపూరు గున్నేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్‌లీడర్ మంత్రి రవికుమార్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, స్థానిక సర్పంచ్ గుంటిరెడ్డి సతీష్ కుమార్, ఎంపీటీసీ ఏగిరెడ్డి రమణమూర్తి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై.తిరుపతి రావు, పార్టీ సీనియర్ నాయకులు వి.దానబాబు, మర్రాపు ధనుంజయ్, డి.సింహాచలం, పి.శ్రీనివాస రావు, బక్కు సూర్యనారాయణ, టి.శ్రీను, స్టేట్ డైరెక్టర్ ఎస్.తిరుపతి రావు, బలగ నాగేశ్వరరావు, మజ్జి శేఖర్, మండల అధికారులు ఎంపీడీఓ, తహసీల్దార్, వైద్య శాఖాధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్న ఏపీ టిడ్కో చైర్మన్

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు రక్ష



మక్కువ: ఎ.వెంకంపేటలో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాన్ని సందర్శించిన డిప్యూటీ సీఎం రాజన్నదొర

మక్కువ: జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్ష అని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. ఈ మేరకు మక్కువ మండలంలోని ఎ.వెంకంపేట గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని డిప్యూటీసీఎం రాజన్నదొర సందర్శించారు. ఎంతమంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు? మందులు ఉచితంగా అందించారా? లేదా? అన్న విషయాలను వైద్యసిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి జగనన్న ఆరోగ్య సురక్ష బుక్‌లెట్‌లను అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీపథకం ప్రవేశపెట్టి, సుమారు 3300 వ్యాధులకు చికిత్స ఉచితంగా అందిస్తున్నారన్నారు. తండ్రిబాటలో పయనిస్తూ, ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదప్రజలకు వైద్యం అందించడంతోపాటు, నూతనంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో ఎంత ఖర్చయినా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మావుడి రంగునాయుడు, తహసీల్దార్ ఎ.సూర్యనారాయణ, ఈవోపీఆర్‌డీ పి.దేవకుమార్, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తుండలో..

సాలూరు: మండలంలోని తుండలో జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాన్ని గురువారం నిర్వహించారు. తుండలో నిర్వహించిన శిబిరంలో 338 ఓపీ వచ్చినట్లు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శివకుమార్ తెలిపారు.

పశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి



పశువులను తనిఖీ చేస్తున్న డాక్టర్ ఎస్.రామారావు

సీతానగరం: మండలంలోని పాడి పశువుల ఆరోగ్యం పట్ల రైతులు జాగ్రత్తలు పాటించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.రామారావు అన్నారు. ఈ మేరకు గురువారం లక్ష్మీపురం ఆర్బీకే ఆవరణలో చూడితో ఉన్న, సాధారణ పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులు జతకు వచ్చిన సమయాన్ని గుర్తించి పశువైద్య కేంద్రంలో లేదా రైతుభరోసా కేంద్రాల్లో కృత్రిమ గర్భోత్పత్తి వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. అలాగే జతకట్టడానికి వ్యాక్సిన్ వేయించిన నెల రోజులనంతరం చూడికట్టిందీలేనిదీ తెలియడానికి పశువైద్య కేంద్రంలో తనిఖీ చేయించాలని చెప్పారు. పాడి పశువులలో వస్తున్న వింత వ్యాధుల పట్ల రైతులు ముందు జాగ్రత్తచర్యలు చేపట్టాలని హితవు పలికారు. పశువ్యాధుల నివారణకు అవసరమైన మందులు అన్ని రైతు భరోసాకేంద్రాల్లో ఉన్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో పశువైద్య సహాయకురాలు పద్మ, రైతులు పాల్గొన్నారు.

19,050 ఎకరాల్లో ఈ క్రాప్ నమోదు

బలిజిపేట: మండలంలోని 19,500ఎకరాలకు గాను ఇప్పటికి 19,050ఎకరాల్లో ఈ క్రాప్ నమోదైందని ఏఓ శ్రావణ్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని పలగరలో ఈ క్రాప్ నమోదును ఆయన గురువారం పరిశీలించారు. ఈనెల 8వ తేదీ వరకు సమయం ఉన్నందున పూర్తిచేయనున్నట్లు చెప్పారు. రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ చేయించుకోవాలని కోరారు. 8,856మంది రైతులకుగాను ఇప్పటికి 5,862మంది మాత్రమే బయోమెట్రిక్ నమోదు చేసుకున్నారన్నారు. మిగిలినవారు 8వ తేదీ లోపల చేయించుకోవాలని కోరారు. రైతు ఈ క్రాప్ జరిగిందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. రైతులు సాగుచేస్తున్న పంట వివరాలను ఆర్బీకే వద్ద వీఏఏలకు తెలియచేసి, ఆ వివరాలతో నేరుగా పంట వద్దకు వెళ్లి జీయో కోఆర్డినేట్స్ ఆధారంగా పంట వివరాలను ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఏ రెవెన్యూ గ్రామ పరిధిలో భూమి ఉంటుందో వీఏఏలకు తెలియచేయాలన్నారు. ఏ రైతు సాగుచేస్తున్నాడో ఆ భూమి వివరాలు తెలియపరచాలన్నారు. పంటరకం, విత్తిన తేదీ, నీటి పారుదల సౌకర్యాలు, తదితర అంశాలు నమోదు చేస్తారని చెప్పారు. పంట నమోదైన తరువాత ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈ క్రాప్ ఆధారంగా పంట విక్రయించుకునే వీలుంటుందన్నారు. ఇన్సూరెన్స్, సున్నావడ్డీ రాయితీ, ప్రభుత్వ పథకాలు అమలవుతాయని చెప్పారు. పంట నమోదు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



పలగరలో బయోమెట్రిక్ నమోదును పరిశీలిస్తున్న ఏఓ శ్రావణ్

ప్రతి రైతు ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలి

సీతానగరం: ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలకు ప్రతి రైతు ఈ-క్రాప్ బుకింగ్ చేయాలని పార్వీపురం ఆర్డీఓ కె.హేమలత అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని చినభోగిలి గ్రామంలో ఆమె పర్యటించి సూపర్ చెక్‌లో భాగంగా పంట బుక్ చేసిన సర్వే నంబర్‌లో ఆ పంటలు ఉన్నాయా? లేదోనని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారణ చేశారు.

సీఎంరిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత



చెక్కును అందిస్తున్న ఉపముఖ్యమంత్రి రాజన్నదొర

సాలూరు: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మెంటాడ మండలం కొండలలింగాలవలస పంచాయతీ రెడ్డివానివలస గ్రామానికి చెందిన గిరిజనుడు గుమ్మడి సోములు కుటుంబానికి సీఎం రిలీఫ్‌ఫండ్‌చెక్కును ఉపముఖ్యమంత్రి, గిరిజనసంక్షేమశాఖామంత్రి పీడిక రాజన్నదొర అందించారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని తన గృహంలో లక్ష రుపాయల చెక్కును మృతుని భార్య రాములమ్మకు అందజేశారు.

సాలూరులో రక్తదాన శిబిరం

సాలూరు: వరల్డ్ టీచర్స్‌డే సందర్భంగా రామా ఫౌండేషన్ అమ్మ బడి సంస్థ ఆధ్వర్యంలో సాలూరు పట్టణంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి శివలెంకప్రసాదరావు, తన పూర్వవిద్యార్థులతో గురువులకు కృతజ్ఞతగా ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

ఆస్పత్రులకు వెళ్లి పింఛన్ అందజేత



విశాఖ కేజీహెచ్‌లో లబ్ధిదారుకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ ఉషారాణి



రాగోలు హాస్పిటల్‌లో లబ్ధిదారుకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ లక్ష్మునాయుడు

బలిజిపేట: వలంటీర్ల సేవలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రతి నెలా 1వ తేదీన ఇంటింటికి వెళ్లి పింఛన్ అందించడమే కాకుండా హాస్పిటల్‌లో ఉండే బాధితుల వద్దకు వెళ్లి కూడా పింఛన్లను అందిస్తున్నారు. అందులో భాగంగా బలిజిపేట వలంటీర్ ఉషారాణి, వంతరాం వలంటీర్ లక్ష్మునాయుడులు హాస్పిటల్స్‌లో చికిత్స పొందుతున్న బాధితుల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేశారు. బలిజిపేట గ్రామానికి చెందిన వి.లక్ష్మి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతుండగా అక్కడికి వెళ్లి వలంటీర్ ఉషారాణి పింఛన్ అందజేసింది. అలాగే వంతరాం గ్రామానికి చెందిన ఎస్.చిన్న శ్రీకాకుళం జిల్లా రాగోలు జెమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా అక్కడికి వెళ్లి వలంటీర్ లక్ష్మునాయుడు పింఛన్ అందజేశారు. వీరి సేవలను లబ్ధిదారుల కుటుంబసభ్యులు, ఆయా గ్రామస్తులు మెచ్చుకున్నారు.

జగనన్నే సీఎం కావాలి



మక్కువ: సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం రాజన్నదొర

● డిప్యూటీసీఎం రాజన్నదొర

మక్కువ: రాష్ట్రప్రజలంతా సుభిక్షంగా ఉండాలంటే, మరోమారు జగనన్నే సీఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. ఈ మేరకు మక్కువ మండలకేంద్రంలో గురువారం వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మావుడి రంగునాయుడు ఆధ్వర్యంలో ఎందుకు ఆంధ్రాకు జగన్ కావాలి? అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర మానమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్, జగనన్న ఆరోగ్య సురక్ష, ఎందుకు ఆంధ్రాకు జగన్ కావాలి? అనే కార్యక్రమాలపై సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లకు వివరించారు. ఈ సందర్భంగా రాజన్నదొర మాట్లాడుతూ ఎమ్మెల్యేలు, మంత్రులు, జిల్లాస్థాయి, మండల స్థాయి, పంచాయతీస్థాయి ప్రజాప్రతినిధులు, గృహసారథులంతా ప్రజలతో మమైకమై, వారి సమస్యలు తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మానమ్మకమే నువ్వే జగన్, జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమాలతో ప్రజాప్రతినిధులంతా ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటంతో ఉన్న స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమాలతో ప్రజల్లో ప్రభుత్వానికి ఏమేరకు స్పందన ఉందో తెలిసిందన్నారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ ఉచితంగా వైద్యం అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. వైద్యసిబ్బంది ఇంటింటికి వెళ్లి మెరుగైన వైద్యం అందించనున్నట్లు డిప్యూటీ సీఎం రాజన్నదొర తెలిపారు. స్థానిక వైద్యాధికారులతో పాటు, ప్రత్యేక వైద్యాధికారులు సంయుక్తంగా వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మర్రి పారమ్మ, జెడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మావుడి రంగునాయుడు, పోలమాంబ అమ్మవారి ఆలయ ట్రస్టీబోర్డు చైర్మన్ పూడి దాలినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు పెంట సంజీవు నాయుడు, బొంగు భీమలింగేశ్వరరావు, చప్ప సూర్యనారాయణ, సర్పంచ్‌లు రెడ్డి కృష్ణం నాయుడు, తెర్లి మోహిని, బెల్లాన కృష్ణమూర్తి, శంబంగి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పార్వతీపురం టౌన్: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

సమన్వయంతో సమష్టిగా పనిచేద్దాం

పార్వతీపురంటౌన్: సమన్వయంతో సమష్టిగా పని చేసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి సీఎం జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దామని ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు పార్వతీపురం పట్టణంలోని లయన్స్ కల్యాణ మంటపం వద్ద 'ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలి' అన్న కార్యక్రమంపై విస్తృత స్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజావైద్యానికి అధిక ప్రాధాన్యం ముఖ్యమంత్రి ఇస్తున్నారని చెప్పారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి అందరూ సహకరించాలని కోరారు. ఎందుకు ఆంధ్రాకు జగన్ కావాలి విధివిధానాలను సమావేశంలో వివరించారు. రాష్ట్ర ప్రజల ఆశాదీపంగా జగన్ మోహన్‌రెడ్డి ఉన్నారన్నారు. 2024లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోను గౌరీశ్వరి, వైస్ చర్మన్లు కొండపల్లి రుక్మిణి, ఇందుపూరు గున్నేశ్వరరావు, ఎంపీపీలు మజ్జి శోభారాణి, బలగ రమణమ్మ, జి నాగమణి, జెడ్పీటీసీలు జలగ రేవతమ్మ, మామిడి బాబ్జీరావు, అలజంగి రవికుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు బొమ్మి రమేష్, బొంగు చిట్టిరాజు, పాలవలస మురళీకృష్ణ, పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్‌లీడర్ మంత్రి రవికుమార్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొ న్నారు.

పాఠశాల పరిశుభ్రంగా ఉండాలి

బలిజిపేట: పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లను ఎంతో పరిశుభ్రంగా ఉంచాలని ఎంఈఓ-1 సామల సింహాచలం తెలిపారు. ఈ మేరకు బలిజిపేట ఉన్నత పాఠశాలలో ఆయాలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ పాఠశాలల పరిశుభ్రతకు ప్రభుత్వం నుంచి అవసరమైన మెటీరియల్ వస్తుందని దానిని వినియోగించి పరిసరాలు, మరుగుదొడ్లు, వాటర్‌ట్యాంకులను పరిశుభ్రం చేయాలని సూచించారు. ముఖ్యంగా తాగునీటి సదుపాయం నిమిత్తం ఏర్పాటుచేసిన ఆర్‌ఓ ప్లాంట్లను పరిశుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి తాగునీరు అందే విధంగా చూడాలని చెప్పారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసి విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు. పాఠశాలల ఆయాలకు సరఫరా చేసిన మెటీరియల్‌ను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో బలిజిపేట ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జయప్రసాద్, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

మంచి విద్యలో భాగం చేతిరాత

విద్యార్థులకు మంచి చదువుతోపాటు చేతిరాత కూడా ఎంతో అవసరమని ఎంఈఓ-1 సామల సింహాచలం తెలిపారు. ఈ మేరకు వెంగళరాయపురం ప్రాథమిక పాఠశాలను ఆయన గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మెనూను పరిశీలించి వంటలు రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులచేత పాఠ్యపుస్తకాలు చదివించి విద్యార్థులకు మెలకువలు నేర్పించారు. విద్యార్థుల వర్క్‌బుక్‌లు పరిశీలించి చేతిరాతపై వారికి సూచనలు చేశారు. మంచి విద్యలో భాగం చేతిరాత అని, చేతిరాత బాగుండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులను అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తెలపడంతో సంతృప్తి వెలిబుచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు ప్రసాద్, వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.



బలిజిపేట ఉన్నతపాఠశాలలో ఆయాలకు మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎంఈఓ సామల